# <u>పత్రికా ప్రకటన</u>

తేది.25-01-2017.

# <u>కల్తీ నెయ్యి తయారీదారులపై టాస్క్‌ఫోర్స్ దాడి</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనర్ గారి ఆదేశాల మేరకు ది. 24. 1. 17న రాత్రి సమయంలో టాస్క్‌ఫోర్స్ ఏసిపి శ్రీ మురళీధర్ మరియు వారి బృందం పాయకాపురంలోని రాధానగర్ నందు స్వర్ణ డైరీ ప్రైవేట్ లిమిటెడ్‌పై దాడి చేశారు. అక్కడ కల్తీ నెయ్యి తయారవుతుందని గమనించి నిర్వహకులైన వేగిరెడ్డి, గంగిరెడ్డి, రామిరెడ్డి మరియు ఇద్దరు పని వాళ్ళను అదుపులోకి తీసుకోవడం జరిగింది. సంబంధిత డైరీలో 225 లీటర్ల పామాయిల్ మరియు 175 లీటర్ల కల్తీ నెయ్యి మరియు తయారీకి ఉపయోగించిన సామాగ్రిని స్వాధీనం చేసుకోవడం జరిగింది.

ఆహార పదార్థాలను కల్తీ చేసి ప్రజల ఆరోగ్యాలకు హాని తలపెట్టే వారి సమాచారాన్ని పోలీసులకు తెలియజేయాల్సిందిగా కోరుతున్నాము.

--xx--